# మనం
# వరంగల్
## ఉమ్మడి జిల్లా అనుబంధం

బుధవారం, అక్టోబర్ 18, 2023 పేజీలు :




### ఎన్నికల నియమావళి కనుగుణంగా

## విధులు నిర్వర్తించాలి

**-వరంగల్ నర్సంపేట ప్రధాన రహదారి వద్ద గల చెక్ పోస్ట్ ను ఆకస్మికంగా పరిశీలించిన కలెక్టర్ పి .ప్రావీణ్య**

**వరంగల్, అక్టోబర్ 17, మనం ప్రతినిధి :** ఎన్నికల నియమావళి కనుగుణంగా అంకితభావంతో విధులు నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి ప్రావీణ్య పేర్కొన్నారు. మంగళవారం కలెక్టర్ వరంగల్ - నర్సంపేట ప్రధాన రహదారి వద్ద గల చెక్ పోస్ట్ ను ఆకస్మికంగా సందర్శించి నిర్వహిస్తున్న రికార్డ్ లను పరిశీలించి సమర్ధవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో భాగంగా డబ్బు, మద్యం, అక్రమ రవాణాను నియంత్రించేందుకు చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా 9 ఫ్లైయింగ్ స్క్వాడ్స్ బృందాలు, 9 స్టాటిస్టికల్ సర్వేలెన్ టీంలు, 9 వీడియో వ్యువింగ్ టీం లు నియమించగా నర్సంపేట నియోజకవర్గంలో 3 బృందాల చొప్పున ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. నర్సంపేట వ్యవసాయ మార్కెట్ లో గల స్ట్రాంగ్ రూమ్ లను ఈవిఎం, గోడౌన్ ల వద్ద రక్షణ, భద్రతను కలెక్టర్ పరిశీలించారు. విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు అనునిత్యం అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం కలెక్టర్ ఆర్డీఓ కార్యాలయాన్ని సందర్శించి ఓటర్ల జాబితాను పరిశీలించి పెండింగులో ఉండకుండా దరఖాస్తులను పరిష్కరించాలన్నారు. ్లో ఆర్డీఓ కృష్ణవేణి, ఏసిపి తిర్మల్ రావు, ఎమ్మార్వో విశ్వ ప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.




# ఇసుక దందా షురూ

- పట్టపగలే గోదావరిలో యంత్రాల వినియోగం
- విచ్చలవిడిగా ఇసుక తవ్వకాలు
- ఎవరడ్డొస్తారో చూస్తామంటూ బెదిరింపులు
- ప్రైవేట్ సైన్యంతో పహారా
- అక్రమాలకు తెర లేపిన రేజింగ్ కాంట్రాక్టర్
- సహకరిస్తున్న ఇసుక సొసైటీ సభ్యులు



**వెంకటాపురం నుగూరు, అక్టోబర్ 17, మనం న్యూస్ :** గోదావరి నదిలో అక్రమ ఇసుక దందా షురూ అయింది. సొసైటీల మాటున రేసింగ్ కాంట్రాక్టర్ల అండదండలతో గోదావరిలో నేరుగా భారీ యంత్రాలు ఉపయోగించి ఇసుక తోలకాలు చేపడుతున్నారు. పట్టపగలే తమకు ఎదురు చెప్పే వారే లేరంటూ సదరు రేసింగ్ కాంట్రాక్టర్ ప్రైవేట్ సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని మరి ఏదేచ్ఛగా ఇసుక తోలకాలను ప్రారంభించాడు. మండల పరిధిలోని వీరభద్రవరం ఇసుక సొసైటీ పేరుతో ఈ అక్రమ దందా కొనసాగుతోంది. వారం రోజుల క్రితం నుండి వీరభద్రారం గ్రామ సమీపంలోని ప్రభుత్వ భూములు నుండి అక్రమంగా ఇసుక తవ్వకాలు చేపట్టి ఇసుక ర్యాంపుకు -మిగతా 2లో



### బిఆర్ఎస్ పార్టీ

## యువతను నట్టేట ముంచింది

**-ఏఐసిసి ఉత్తర తెలంగాణా అధికార ప్రతినిధి డాలి శర్మ**



**హనుమకొండ, అక్టోబర్ 17, మనం న్యూస్ :** యువకుల బలిదానాలతో ఏర్పడ్డ తెలంగాణాలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక యువతను నట్టేటా ముంచిందని ఏఐసిసి అధికార ప్రతినిధి, ఉత్తర తెలంగాణా అధికార ప్రతినిధి మేడం డాలి శర్మ అన్నారు. హరిత కాకతీయ హెటల్ లో ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో ఏఐసిసి అధికార ప్రతినిధి, ఉత్తర తెలంగాణా అధికార ప్రతినిధి మేడం డాలి శర్మ మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రము ఏర్పాటు చేస్తామని చెప్పి తెలంగాణా రాష్ట్రము ఏర్పాటు చేసి మాట నిలబెట్టుకున్నది సోనియా గాంధీ. తెలంగాణా ప్రజల ఆకాంక్షను అర్థం చేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణా రాష్ట్రాన్ని ఇచ్చింది ప్రాణత్యాగాలు చేసి సాధించుకున్న తెలంగాణలో తమ కళలు సాకారం చేసుకుందామంటే నిరాశే మిగిలింది, తెలంగాణాలో బడుగు బలహీన వర్గాలు యువకులకు అడియాశే అయింది. బాగుపడ్డది అంటే అది కేసిఆర్ వారి కుటుంబం మాత్రమే. -మిగతా 2లో

### పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు

## త్వరితగతిన పూర్తి చేయాలి

**-కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**కన్నాయిగూడెం, అక్టోబర్ 17, మనం న్యూస్ :** పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కన్నాయిగూడెం మండలంలోని కొత్తూరు, ఏటూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరమ్మత్తు పనులు పరిశీలించి, మిగిలి ఉన్న పనులు ఈనెల 20 వ తారీఖు వరకు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో త్రాగునీరు, ఎలక్ట్రిసిటీ, టాయిలెట్స్, షామియాన మౌళిక వసతులు కల్పించాలని, వికలాంగుల కొరకు ర్యాంప్ ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. కలెక్టర్ ఓటరు జాబితాను -మిగతా 2లో

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన అంబెడ్కర్ నగర్ గ్రామ యువకులు





**వర్ధన్నపేట, అక్టోబర్ 17, మనం న్యూస్ :** వర్ధన్నపేట మండలం అంబెడ్కర్ నగర్ గ్రామానికి చెందిన యువకులు సుమారు 50 మంది మంగళవారం వర్ధన్నపేట లోని పార్టీ కార్యాలయంలో బిఅర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ సమక్షంలో బిఅర్ఎస్ పార్టీ లో చేరడం జరిగింది. వీరందరికీ ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ప్రజా సంక్షేమ పాలనను అందిస్తున్న బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రతీ కార్యకర్తకు పార్టీ అండగా ఉండడమే కాకుండా వారిని కడుపులో పెట్టుకొని కాపాడుకుంటుందని అన్నారు. అందరం కలిసి కట్టుగా పని చేసి పార్టీ బలోపేతనికి కృషి చేయాలనీ పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారిలో సృజన్, నరేందర్, అరుణ్ కుమార్, అభిషేక్, రాజశేఖర్ అన్వేష్, సంతోష్, దిలీప్, రాకేష్ , మధుబాబు, ప్రశాంత్ సుధీర్, దిలీప్, సునీల్ తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు

# త్వరితగతిన పూర్తి చేయాలి

**మొదటి పేజీ తరువాయి...** పరిశీలించి, తొలగించిన ఓట్ల పేరు వారు షిఫ్ట్ అయింది, మరణించింది అడిగి తెలుసుకున్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఎంతమంది క్రొత్త ఓటర్లుగా నమోదు అయింది, ఎంతమంది ఓటర్లు షిఫ్ట్ అయింది, డూప్లికేట్ ఓటర్లు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి బూత్ లెవల్ అధికారి వారి పరిధిలో కనీసం 50 మంది యువతను ఎంపిక చేసి, సి విజిల్ యాప్ డౌన్‌లోడ్ చేసుకునేలా చూడాలని, యాప్ పై అవగాహన కల్పించాలని అన్నారు. ఉపాధ్యాయులు సి విజిల్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని ఆమె అన్నారు. కలెక్టర్ వెంట డిపిఓ వెంకయ్య, తహసీల్దార్ సలీం, ఎంపిడిఓ ఫనిచందర్, ఎంపిఓ రామకృష్ణ, ఆర్ఐ గణేష్, తదితరులు ఉన్నారు.

## రూ. లక్ష కు పైగా బ్యాంక్ లావాదేవీల వివరాలు సమర్పించాలి

వరంగల్, అక్టోబర్ 17, మనం ప్రతినిధి : ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో రూ లక్షకు పైగా బ్యాంక్ లావాదేవీల వివరాలు సమర్పించాలని ఎన్నికల అధికారి, కలెక్టర్ పి ప్రావీణ్య బ్యాంక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిసిపి రవీందర్ తో కలిసి కలెక్టర్ ప్రావీణ్య జిల్లాలోని బ్యాంకర్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉన్నందున బ్యాంకర్లు నియామవళిని ఖచ్చితంగా పాటించాలని అన్నారు. ఎవరైనా బ్యాంక్ ఖాతాలో ప్రతి రోజు లక్ష రూపాయల నగదు డిపాజిట్ చేసిన, విత్ డ్రా చేసినా, అదే విధంగా నెలలో 10 లక్షలు పైబడి నగదు డ్రా చేసిన గానీ లేదా ట్రాన్స్‌ఫర్ చేసిన అనుమానాస్పద బ్యాంకు లావాదేవీల వివరాలను ప్రతి రోజు ఆయా బ్యాంక్ అధికారులు ఎన్నికల అధికారులకు అందించాలని కోరారు. ఆన్‌లైన్ లో జరిగే లావాదేవీలపై గట్టి నిఘా పెట్టాలని అన్నారు. అలాగే ఓటర్లను ప్రలోబాలకు గురి చేయుటకు గాను ఒకే అక్కౌంట్ తో వివిధ అక్కౌంట్లకు యుపిఐ ద్వారా గూగుల్ పే, ఫోన్ పే ఇతర యాప్ ల ద్వారా డబ్బులు జమ చేసినచో వాటి వివరాలను కూడా పంపించాలని బ్యాంకర్లను ఆదేశించారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థి కరెంట్ అకౌంట్ ఓపెన్ చేసినట్లయితే, జాప్యం చేయకుండా వెంటనే చెక్ బుక్ జారీ చేయాలని సూచించారు. అనుమానాస్పద లావాదేవీలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.అధికారులు ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు వ్యవహరించాలని, ఎలాంటి పొరపాట్లకు తావివ్వరాదని జిల్లా కలెక్టర్ బ్యాంకర్లకు సూచించారు.

# ఇసుక దందా షురూ

**మొదటి పేజీ తరువాయి....** రహదారి నిర్మాణాన్ని సైతం సదరు కాంట్రాక్టర్ చేపట్టాడు. ఈ వ్యవహారంలో మండల స్థాయి అధికారులు సైతం ఏమాత్రం పట్టించుకోకుండా కాంట్రాక్టరుకు అనుకూలంగా వ్యవహరించారని విమర్శలు సైతం వ్యక్తమయ్యాయి. ప్రభుత్వ భూమిలో అక్రమ తవ్వకాలు తవ్వి మొరంను భారీ ఎత్తున తరలించి రహదారి నిర్మాణం అనంతరం ఇప్పుడు నేరుగా గోదావరి నదిలోనే భారీ యంత్రాలతో ఇసుక తవ్వకాలు చేపట్టి టిప్పర్ల సహాయంతో గోదావరి ఒడ్డుకు ఇసుకను తరలిస్తున్నారు. నిబంధనల ప్రకారం గిరిజనుల సహకారంతో ట్రాక్టర్ల ద్వారా గోదావరి నదిలో నుండి ఇసుకను ఒడ్డుకు తరలించి అక్కడ నుండి టిఎస్ఎండిసి చలాన్ల ద్వారా ఇసుకను విక్రయించాల్సి ఉంది. కానీ ఈ నిబంధనలను పట్టించుకోకుండా ఇసుక సొసైటీ సభ్యుల సహకారంతో రేసింగ్ కాంట్రాక్టర్ అక్రమాలకు తెర లేపాడు. సొసైటీ సభ్యుల సహకారంతో ప్రైవేట్ సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని మరీ గోదావరిలో ఇసుక తవ్వకాలు శ్రీకారం చుట్టాడు. ఇసుక తవ్వకాలు చేపట్టిన ప్రాంతానికి బయట వ్యక్తులు ఎవరు రాకుండా అనుమానం వచ్చిన వ్యక్తులను ముందస్తుగానే ఆపివేసి, అటువైపు వెళ్ళకుండా బెదిరింపులకు పాల్పడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. టిఎస్ఎండిసి నిబంధనలు ఏమాత్రం ఖాతరు చేయకుండా దందా సాగిస్తున్న వ్యవహారంపై స్థానిక అధికారులు పట్టించుకున్న దాఖలాలే లేవు. కొందరు అధికారులతో సదరు రేసింగ్ కాంట్రాక్టర్ చేసుకున్న మందస్తు ఒప్పందాల కారణంగానే ఇష్టారాజ్యంగా అక్రమాలకు పాల్పడుతూ నిబంధనలకు నీళ్లు వదిలి ఇసుకను తోడేస్తున్నారు. గతంలోనూ ఈ ఇసుక ర్యాంపు వ్యవహారంలో ప్రభుత్వ నిబంధన నియమాత్రం పట్టించుకోకుండా దోపిడీకి పాల్పడ్డారని విమర్శలు ఉన్నాయి. ఈ సొసైటీ వ్యవహారంలో తమకేమి కాదని అధికారులతో ముందస్తుగానే మాట్లాడుకున్నామని సొసైటీ సభ్యులు బెదిరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. పగలు రాత్రి తేడా లేకుండా ఇష్టారాజ్యంగా గోదావరి నదిలో భారీ టిప్పర్లు పెట్టి అక్రమ ఇసుక దందాకు పాల్పడుతున్న వ్యవహారంపై జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకొని అక్రమార్కుల ఆగడాలను అరికట్టాలని ఈ ప్రాంత వాసులు కోరుతున్నారు.

## బిఆర్ఎస్ పార్టీ

# యువతను నట్టేట ముంచింది

**మొదటి పేజీ తరువాయి....** తెలంగాణా రాష్ట్రాన్ని చెదలు పట్టినట్టు పట్టి తెలంగాణా రాష్ట్రాన్ని మొత్తం కేసిఆర్ కుటుంబం దోచుకుంది, యువకుల బలిదానాల మీద ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం యువతను నిర్వీర్యం చేసింది. తెలంగాణా రాష్ట్రము నియంత పాలనలో ఉంది ప్రమాదపుటంచుల్లో ఉంది, ప్రవలిక ఆత్మహత్యతో అధికార పార్టీకి ఎక్కడ చెడ్డ పేరు వస్తదని ప్రవలిక ఆత్మహత్యని బాయ్ ఫ్రెండ్ మోసం చేసాడంటూ తప్పుడు మాట్లాడు మాట్లాడుతూ కుటుంబాలపై బురద జల్లే ప్రయత్నం చేస్తోంది. అధికారం కోసం ఎంతకైనా దిగజారుతుంది బిఆర్ఎస్ ప్రభుత్వం. పేద బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందించింది కాంగ్రెస్ పార్టీ.. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం.. తెలంగాణా రాష్ట్రము ఏర్పాటు విషయంలో మాట నిలబెట్టుకున్నట్లే ఇప్పుడు కాంగ్రెస్ గ్యారంటీ లన్నింటిని మాహలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం, చేయూత ఈ 6 గ్యారంటీ స్కీం లను తక్షణమే అమలు చేస్తాం. మోడీ 2014 లో ఏవిధంగా వచ్చిండు 15 లక్షలు ఇస్తానని అన్నాడు, రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని అన్నాడు నల్ల ధనం రూపు మాపుతానని అన్నాడు. ఉద్యోగాలు కల్పించిండా ? 15 లక్షలు ఇచ్చిండా ? 2 కోట్ల ఉద్యోగాలు ఇచ్చిండా ? కేవలం ప్రచారా ఆర్భాటం తప్ప ఏమి లేదు ప్రచారంతో పబ్బం గడుపుతున్నాడు. ప్రజలందరు ప్రేమతో, ఐక్యమత్యంతో ఉండాలని రాహుల్ గాంధీ భారత జోడో యాత్ర చేస్తే కుల మతాలను, విద్వేషాలను, హింసను రెచ్చగొట్టి దేశాన్ని విచ్ఛిన్నం చేస్తోంది బిజేపి భారత్ జోడో యాత్రతో మోడీ భయం బట్టుకుంది బిజేపి పార్టీకి తెలంగాణా రాష్ట్రము ఏర్పాటు చేస్తామని చెప్పి తెలంగాణా రాష్ట్రము ఏర్పాటు చేసి మాట నిలబెట్టుకున్నది సోనియా గాంధీ. తెలంగాణా ప్రజల ఆకాంక్షను అర్థం చేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణా రాష్ట్రాన్ని ఇచ్చింది.

**కాంగ్రెస్ గాలి వీస్తోంది కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుంది .......**

**తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ సమాయత్తం ........**

తెలంగాణా సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా రేపు రాహుల్ గాంధీ మహబూబాబాద్, ములుగు నుండి భుపాలపల్లి మీదుగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉంది. నేడు తెలంగాణాలో రాహుల్ గాంధీ ఎన్నికల శంఖారావం పురించాబోతున్నారు. ఏఐసీసీ అగ్ర నేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ ములుగు జిల్లాలోని రామప్ప దేవాలయాన్ని రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ నేటి సాయంత్రం 4 గంటల సమయంలో దర్శించుకొని కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీల మేనిఫెస్టోను శివుడి ముందు పెట్టి ప్రత్యేక పూజలు చేసి బస్సు యాత్ర ప్రారంభిస్తారు. తెలంగాణ ప్రజలు యావత్తు కోరుకుంటుంది కాంగ్రెస్ అధికారం లోకి తీసుకుని రావాలని రాహుల్ గాంధీ కాంగ్రెస్ యాత్రను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అద్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి, ఏఐసిసి అబ్జర్వర్, వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి రవీంద్ర ఉత్తమ్ రావు దళ్వి, టిపిసిసి ఉపాద్యక్షురాలు బి శోభా రాణి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, ఇనగాల వెంకట్రాం రెడ్డి, బక్క జడ్సన్, డాక్టర్ పులి అనిల్ కుమార్, కేఆర్ నాగరాజు, బొంపెల్లి దేవేందర్, బంక సంపత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# 20 మందికి పైగా కాంగ్రెస్ పార్టీలో చేరిక

## ఆహ్వానించిన ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క



**ములుగు వెంకటాపూర్, అక్టోబర్ 17, మనం న్యూస్ :** ములుగు జిల్లా వెంకటపూర్ మండలం జవహర్ నగర్ గ్రామంలో మండల అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ ఆద్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేయగా అట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క విచ్చేసి వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చేవారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ ప్రజా సమస్యల్లో నిత్యం పోరాటం చేస్తూ ప్రజల కష్టాలను తీర్చాలని ఒక ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేగా అధికార పార్టీపై పోరాటం చేస్తూనే ఉన్నానని, నిత్యం ప్రజా కష్టాల్లో ప్రజలకు అండగా నిలబడి కరోనా కాలంలో, వరదల వల్ల నష్టపోయిన బాధితులకు సహాయం అందిస్తూ ములుగు ప్రాంత సమస్యలపై పోరాడు తూనే ఉన్నానని అన్నారు. ప్రతి క్షణం కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతరం శ్రమిస్తూ ఉన్నానని, అలాగే ఇప్పుడు అధికార పార్టీలో ఉండి అత్యున్నత పదవులు పొందినా కూడా ప్రజల కష్టాలను పట్టించుకోలేదని, ఇప్పుడు ఎన్నికల సమయం రాగానే ఓట్ల కోసం నాటకాలాడుతూ మోసం చెయ్యడానికి వస్తున్నారని అన్నారు. కరోనా సమయంలో కానీ, వరదల సమయంలో కానీ, వడ్ల కొనుగోలు విషయంలో కానీ ఏ రోజు ప్రజల్లోకి రాని నేతలు ఈ రోజు వచ్చి ఓట్ల కోసం డ్రామాలాడుతున్నారని అన్నారు. పేదల పార్టీ కాంగ్రెస్ పార్టీ, పేదల పక్షాన నిలబడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, గృహలక్ష్మి పథకం కోసం అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికీ ఇల్లు ఇవ్వాలని అన్నారు. దళిత ముఖ్యమంత్రి అని చెప్పి యావత్తు తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేశారని, 1200 మంది విద్యార్థుల ఆత్మ బలిదానం వల్ల వచ్చిన తెలంగాణ రాష్ట్రాన్ని కల్వకుంట్ల కుటుంబం గద్దెనెక్కి రాష్ట్రాన్ని దోచుకుతిన్నారన్నారు.

## 15 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి చేరిక



**నర్సంపేట, అక్టోబర్ 17, మనం న్యూస్ :** నర్సంపేట పట్టణంలోని 1 వ వార్డుకు చెందిన 15 కుటుంబాలు మంగళవారం కాంగ్రెస్ పార్టీ నుండి నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరినారు. పార్టీ లో చేరినవారిలో మేక వెంకన్న, బోల్లు రాములు, బోల్లు వెంకటేష్, పాలడుగుల సమక్క, జెట్టి ప్రవీణ్, జెట్టి వరలక్ష్మి, మేక రత్నా, తోట మంజుల, బొల్లు చంద్రం, దనబోయిన పద్మ, కిస్టోజు స్వాతి, ప్రణయ్ జి, మహేష్ జి, బోల్లు మంగమ్మ, దనబోయిన పీరయ్య, బిల్లు రజిత ఉన్నారు. వీరిని 1 వ వార్డు కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కొల్లాపురం రాజేశ్, యూత్ అధ్యక్షులు కుసుంభ నిరంజన్, కార్యదర్శి కోల రమేష్, ప్రచార కార్యదర్శి దేంచనాదుల సతీష్, పట్టణ ఎస్సీ సెల్ కోశాధికారి ఎర్ణం మధు, గదే శ్రీను, దండు సాయి, శిరంశెట్టి నగేష్, ఆసం విజయ్, కందకట్ల సతీష్, గడ్డం వినయ్ తదితరులు ఫాల్గొన్నారు.

## 4వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన 25 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరిక




**నర్సంపేట, అక్టోబర్ 17, మనం న్యూస్ :** నర్సంపేట పట్టణం 4 వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన 25 కుటుంబాలు మంగళవారం నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి మక్షంలో బిఆర్ఎస్ లో చేరినారు. పార్టీలో చేరినవారిలో రాపోలు సమ్మయ్య, ఆలుకుంట మురళి, శివరాల కొమ్మాలు, బోసు సమ్మయ్య, శివరాత్రి దర్గయ్య, శివరాత్రి సారయ్య, శివరాత్రి మల్లమ్మ, సంపంగి సరోజన, సంపంగి మల్లయ్య, దండుగుల శివ, ఆలుకుంట నర్సమ్మ, రాపోలు తిరుపతమ్మ, బోసు ఐలమ్మ, రాపోలు ఎల్లమ్మ, పల్లపు శిరీష, ఆలుకుంట శ్రావణి, సంపంగి చిలకమ్మ, సంపంగి వంశీ, రాపోలు పండు, సంపంగి మల్లయ్య, సంపంగి మల్లయ్య, సంపంగి మల్లికాంభ, శివరాత్రి లక్ష్మీ, గండికోట అయిలయ్య, ఓర్సు నాగరాజు ఉన్నారు. వీరిని పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకట నారాయణ గౌడ్, నల్ల మనోహర్ రెడ్డి, సంపంగి సాలయ్య, రాపోలు వెంకటస్వామి తదితరులు పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు.

## యువత అంతా బిఆర్ఎస్ వైపు

### - ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

**వరంగల్, అక్టోబర్ 17, మనం న్యూస్ :** వరంగల్ యూత్ అంత బిఆర్ఎస్ వైపు ఉన్నారని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు.12 వ డివిజన్ యూత్ నాయకులు సిరాజ్ ఆధ్వర్యంలో బీజేపీ నుండి వసంత్, సాయి వారి మిత్ర బృందం సోమవారం ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే నన్నపునేని చేసిన అభివృద్ధికి ఆకర్షితులై కేసీఆర్ నాయకత్వాన మరో మారు నరేందర్ ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కంకనబద్ధులై బిఆర్ఎస్ లో చేరడం జరిగిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరినీ కాపాడుకుంటానని వారికి అండగా ఉండి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

# తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వండి

**- ఇచ్చిన హామీలను అధికారం లోకి వచ్చిన 90 రోజులలో కచ్చితంగా అమలు చేస్తాం**

**- హామీ ఇచ్చిందంటే కచ్చితంగా చేసి చూపించే పార్టీ కాంగ్రెస్ పార్టీ**

**- మాట తప్పే అలవాటు కాంగ్రెస్ పార్టీ కి లేదు**

**- అన్నీ వర్గాల ప్రజలకు అండగా ఉండేది ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమే**

**- మంగపేట మండల బీసీ సెల్ అధ్యక్షులు టీవీ హిదైయతుళ్ళ.**



**ములుగు, అక్టోబర్ 17, మనం న్యూస్ :** తెలంగాణ ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు మంగపేట కేంద్రంలో అల్ ఇండియా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పటేల్ ఆదేశాల మేరకు మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు టీవీ హిదయాతుళ్ళ ఆధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్ ప్రజలకు వివరిస్తూ హైదరాబాదులోని తుక్కుగూడలో జరిగిన బహిరంగ సభలో ప్రవేశపెట్టిన గ్యారెంటీ హామీలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రజలకు ఖచ్చితంగా అమలు చేసే సంక్షేమ పథకాలు 6 గ్యారంటీ పథకాలు, మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ప్రతినెల 2500, 500 కి గ్యాస్ సిలిండర్ మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, రైతు భరోసా ప్రతి ఏటా రైతులకు, కౌలు రైతులకు ఎకరానికి 15 వేల రూపాయలు పెట్టుబడి సహాయం వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు సంవత్సరానికి 500 రూపాయలు వరి పంట కు పంట బోనస్, గృహ జ్యోతి పథకం కింద ప్రతి కుటుంబానికి 2 యూనిట్ల విద్యుత్తు ఫ్రీ, ఇందిరమ్మ ఇండ్లు ఇల్లు లేని ప్రతి పేదవారికి ఇంటి స్థలం, 5 లక్షల రూపాయలు ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం, యువ వికాసం పథకం కింద విద్యార్థులకు 5 లక్షల రూపాయల విద్యా భరోసా కార్డు ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్, చేయూత పథకం కింద 4 వేల రూపాయలు వృద్ధులకు నెలవారి పింఛన్లు, 10 లక్షల రూపాయల రాజీవ్ ఆరోగ్య శ్రీ బీమా ప్రజలకు అందుబాటులోకి తెస్తామని తుక్కుగూడ సభలో తెలంగాణ తల్లి సోనియా గాంధీ ప్రకటించిన హామీలను గడపగడపకు వివరించారు, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ కి ఒక్క అవకాశం ఇవ్వాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు టీవీ హిదయత్తుల్లా, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు చాద మల్లన్న, గ్రామ అధ్యక్షులు సదయ్ హుస్సేన్, మండల సీనియర్ నాయకులు బెత నర్సింహారావు, గుగ్గిళ సురేష్, ఎల్పి రాజారత్నం, తిప్పని నారాయణ, మదనమ్మ, సమ్మక్క, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ఖర్చు నిమిత్తం ఎమ్మెల్యే నరేందర్‌కు చందా అందించిన రిటైర్డ్ ఉద్యోగి



**వరంగల్, అక్టోబర్ 17, మనం న్యూస్ :** రాబోవు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కు విశ్వనాథ కాలనీకి చెందిన రిటైర్డ్ పోలీస్ ఉద్యోగి చెలుమెల్ల సత్యనారాయణ ఎన్నికల ఖర్చు కోసం మొట్టమొదటి చందా 2016 రూపాయలు అందించి ఎమ్మెల్యే నరేందర్ గెలుపును కాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ సత్యనారాయణ కి కృతజ్ఞతలు తెలిపారు.

## 24వ వార్డుకు చెందిన యువత బిఆర్ఎస్ పార్టీలో చేరిక



**నర్సంపేట, అక్టోబర్ 17, మనం న్యూస్ :** నర్సంపేట పట్టణంలోని 24 వ వార్డుకు చెందిన యువత నేడు కాంగ్రెస్ పార్టీ నుండి నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరినారు. పార్టీ లో చేరినవారిలో రేవెల్లి శ్రీరామ్, పసుల వికాస్, పసుల పవన్, గద్ద మహేష్, ఎరుకల శివ, గునిగంటి శశి, జెట్టి శ్రవణ్, మెడి మణికంఠ, నూనె రోహిత్, బేతం సాయి, గొర్రె వినయ్ ఉన్నారు. వీరిని 24 వ వార్డు కౌన్సిలర్ దార్ల రమాదేవి, వార్డు అధ్యక్షులు పెరుమండ్ల రవి, వార్డు యూత్ అధ్యక్షులు బొల్లపెల్లి కమల్ కుమార్, యుత్ సభ్యులు తదితరులు పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి 85 కుటుంబాలు బిఆర్ఎస్‌లో చేరిక



**నర్సంపేట, అకోబర్ 17, మనం న్యూస్ :** నర్సంపేట మున్సిపల్ 16 వ వార్డు నుండి 85 కుటుంబాలు నేడు నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలోకి చేరినారు. సింగిరెడ్డి స్వరూప, మేడిద లావణ్య, మేడిద యాకన్న, చామంతుల రమేష్, చామంతుల రేణుక, రాళ్ల బండి చంద్రయ్య, రాళ్ల బండి తార, రాళ్ల బండి సాగర్, రాళ్ల బండి శ్రీలత, సంకినేని మహేందర్, సంకినేని జయసుధ, నీరటి సారమ్మ, రాళ్ల బండి నరేష్, రాళ్ళబండి సుష్మ, రాళ్ల బండి నాగభూషణం, రాళ్ల బండి సురేష్, మురహరి సాగర్, బరిగల సురేష్, బరిగెల అశ్విని, మాదాసి తేజ, మాదాసి సదానందం, వనపర్తి సతీష్, బొచ్చు వరమ్మ, బొచ్చు సరిత, కంజర్ల అనూష, రాథోడ్ సురేష్, రాథోడ్ సీత, గొర్రె అనిల్, బోడ రవి, గొర్రె సుకుమార్, గొర్రె దక్రి, అల్వాల మోహన్, బొట్ల యశోద, బొట్ల కొమరయ్య, చిలుక సాంబయ్య, గణిపాక శ్రీనివాస్, చిలుకా అశోక్, చిలుక సదయ్య, బొట్ల కుమార్, చిలుక నరసయ్య, చిలుక లచ్చమ్మ, మాదాసి మమత, చిలుక శంకర్, చిలుక లలిత, బడితే రాజు, ములుగురి సుమలత, గాదే కావేరి, మంద కల్పన, దుర్గం లలిత, పసునూరి స్వామి, పడిషాల శ్రీనివాస్, పెండ్యాల శ్రీనివాస్, అల్వాల శ్రీలత, ములుగురి అన్నమ్మ, ఎర్ర మహేష్, ఎర్రం రాజేశ్వరి, పోగుల కర్ణ, సానేపల్లి సరిత, అన్నపూర్ణ, ప్రవళిక, రాయుడు సూరిబాబు, అంకాల సారాకట్టయ్య, సులంకి అంకుష్, గనిపాక ప్రశాంత్, సోలంకి శ్యామ్, జమున, జావాన్ మంగళ్, సూర్య, పడిసాల స్పందన, పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనర్ ను మర్యాదపూరకంగా కలిసిన బల్దియా కమీషనర్



**వరంగల్, అక్టోబర్ 17, మనం న్యూస్ :** నగర పోలీస్ కమిషనర్ గా ఇటీవల పదవీ బాధ్యతలు చేపట్టిన అంబర్ కిషోర్ ఝా ను బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా మంగళవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## గడప గడపకు తిరుగుతు కాంగ్రెస్ పథకాల విస్తృత ప్రచారం

**రఘునాథపల్లి, అక్టోబర్ 17, మనం న్యూస్ :** మండలంలోని అశ్వరావుపల్లి గ్రామంలో సోనియా గాంధీ ప్రకటించినటువంటి ఆరు గ్యారంటీ పథకాలను గడప, గడపకు పోస్టరు, కరపత్రం పంపిణీ చేశారు. మంగళవారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మేకల నరేందర్, నాయకులు వివిధ గ్రామాలలో తిరుగుతు ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ఉన్న సమయంలో రిజర్వాయర్ నిర్మించడం,ఇందిరమ్మ ఇల్లు, ఇవ్వడం, ఎస్సీ, బీసీ కాలనీలో సిసి రోడ్లు పోయించడం జరిగిందని గ్రామ ప్రజలకు తెలియజేశారు. స్థానిక ఎమ్మెల్యే కు తూము నుండి నీళ్లు లీకు అవుతున్నాయి అని తెలియజేసినా పట్టించుకున్న పాపాన పోలేదని వారన్నారు. ఈసారి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింగపురం ఇందిర చేతి గుర్తుకు ఓటు వేయాలని ప్రజలకు తెలియజేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లోకుంట్ల ప్రవీణ్, ఎంపీటీసీ లు రచ్చ సోమనాథం, గుగులోతు కొమురెల్లి, పేర్ని రవి ఉష, గూడెల్లి సురేష్, జీడిగంటి రాజకుమార్, మేడిపల్లి వెంకటేశ్వర్లు, జూలూరు వేణు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నీలం యువరాజ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు తురుగొండ స్వామి, కుర్ర కుమార్, తోటకూరి కనకయ్య, మందా యాదగిరి, కోట వెంకటయ్య, లావణ్య రెడ్డి, యారాల లక్ష్మి, కడారి మనమ్మ, మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మార్షల్ యువజన సంఘం ఆధ్వర్యంలో 50 అడుగుల భారీ రావణాసురుడు



**కాజీపేట, అక్టోబర్ 17, మనం న్యూస్ :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 46 వ డివిజన్ మడికొండ మెట్టుగుట్ట వద్ద మార్షల్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో భారీ రావణాసురుడి ప్రతిమ ముస్తాబు పనులు ప్రారంభమయ్యాయి. మార్షల్ యూత్ వారు ప్రతి ఏటా నిర్వహించే దసరా మహోత్సవంలో మెట్టుగుట్ట పోచమ్మ గుడి వద్ద, ఈ సంవత్సరం 50 అడుగుల రావణాసురుడి ప్రతిమను ఏర్పాటు చేస్తున్నామని కమిటీ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్షల్ యూత్ అసోసియేషన్ సభ్యులు విశాల్ నాయక్, దువ్వ వినయ్, గూటం కుమార్, ఖాన్ బై, ఉద్దండి రాకేష్, దాస్యం వికాస్, మోడెమ్ పూర్ణ చందర్, కార్తీక్, కిన్నెర మధు, అద్దేపల్లి అనిల్, మాట్టేపల్లి భరత్, మట్టేపల్లి హేమంత్, హరీష్, కొలిపాక కృష్ణ, ఆవుల శ్రీకాంత్, రఘువరన్ పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై

# కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్‌లో చేరిక



**పాలకుర్తి, అక్టోబర్ 17, మనం న్యూస్ :** రాష్ట్ర ఆపధర్మ ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మంగళవారం బిఆర్ఎస్ పార్టీలో చేరినారు. వారికీ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మండలం తిరుమలగిరి గ్రామానికి చెందిన, కూటికంటి నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మునిగే నరేష్, పూజారి రజినీకాంత్, పులి సదయ్య గౌడ్, పులి ప్రశాంత్, జీడి సంజయ్, చారగొండ్ల రాజు, పూజారి సతీష్ ఈర్ల పర్శరాములు, ఎండి షామిళ్ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నూతనంగా పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల రైతు కోఆర్డినేటర్, పాలకుర్తి సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్, ముస్కు రాంబాబు, చీలివేరు పెంటయ్య, తిరుమలగిరి మాజీ సర్పంచ్ కూటికంటి రాజు, సొసైటీ డైరెక్టర్ ఈర్ల రాజు, తిరుమలగిరి గ్రామ పార్టీ ఉప సర్పంచ్ బక్క నాగరాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు కూటి కంటి పర్శరములు, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి కౌడగాని సుధాకర్, మండల యూత్ నాయకులు మామిండ్ల శోభన్ బాబు, తిరుపతి నాయక్ గజ్జి సంతోష్ కుమార్ మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# సేంద్రీయ పద్ధతుల ద్వారా వ్యవసాయం చేస్తే లాభాలు మెండు





**రాయపర్తి, అక్టోబర్ 17, మనం న్యూస్ :** బాలాజీ గోశాల ఆధ్వర్యంలో బంధనుపల్లి గ్రామం మండలం రాయపర్తి లో లేగ దూడలు పంపిణీ కార్యక్రమం జరిగింది. 10 మంది రైతులకు లేగ దూడలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ గోశాల ఫెడరేషన్ గౌరవ అధ్యక్షులు మహేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో గోసంతతి అంతరించిపోతుందని, రైతులు గోవులను పెంచడం వలన వాటి నుండి వచ్చే పేడ, మూత్రం ద్వారా సేంద్రియ పద్ధతుల తోపంటలు పండించినట్లయితే భూసారం పెరుగుతుంది ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో పెస్టిసైడ్ వాడడం వలన భూసారం దెబ్బతిని అనేక భయంకరమైన వ్యాధుల చేత ప్రజలు ఎంతగానో ఇబ్బంది పడుతున్నారు చిన్నపిల్లల నుండి మొదలుకొని వృద్ధుల వరకు అనేక రకాలైన కొత్త కొత్త వ్యాధులతో బాధపడుటకు ప్రధాన కారణం మనం తీసుకునే ఆహారం, వాటిలో కలిసే విషపూరితమైన ఫెస్టిసైడ్స్ కావున గ్రామీణ ప్రాంతంలో రైతులు ఆరోగ్యకరమైన రాష్ట్రంగా నిర్మించాలని ప్రతి ఒక్క కుటుంబం గోవును సాదుకోవడానికి ఉచితంగా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం. ప్రజలు కూడా ముందుకు వచ్చి దేశ రాష్ట్ర సంరక్షణలో భాగస్వాములు కావాలని అగర్వాల్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సూపరింటెండెంట్ దుర్గం రోజా, గ్రామ సర్పంచ్ దీప్లా నాయక్, గోశాల ప్రతినిధులు రాజేష్, గోశాల కార్యదర్శి రవీందర్, వార్డ్ మెంబర్ దేవ్యా పాల్గొన్నారు.

# ఊరూరుకి ఆరూరి రమేశన్న పాట ఆవిష్కరణ

**-తనపై పాడిన పాటను విడుదల చేసిన ఎమ్మెల్యే అరూరి రమేష్**



**వర్ధన్నపేట/పర్వతగిరి, అక్టోబర్ 17, మనం న్యూస్ :** వర్ధన్నపేట నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తు నియోజకవర్గ ప్రజలతో మమేకమై, వారి కష్ట సుఖలలో పాలు పంచుకుంటు నియోజకవర్గ అభివృద్ధితో పాటు పేద ప్రజల అభ్యున్నతికి నిరంతరం పాటు పడుతున్న బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే అరూరి రమేష్ మూడోసారి గెలుపుకై మండలంలోని తురకల సోమారం గ్రామానికి చెందిన రచయిత, గాయకుడు దెక్క అశోక్ "ఊరూరుకి ఆరూరి" రాసిన ప్రత్యేక గీతాన్ని వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే అరూరి రమేష్ మంగళవారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరూరి రమేష్ మాట్లాడుతూ తనపై పాడిన పాటను ప్రజలు గుండేల్లో పెట్టుకుంటారనీ, అలా ఎప్పటికీ గుండెల్లో పెట్టుకునే పాట ఇది అని అంటూ ఈ పాటకు పనిచేసిన అందరికీ ఆల్ ది బెస్ట్ చెప్పారు. పాటను రూపొందించిన బృందాన్ని అభినందించారు. ఈ పాట రచయిత, గాయకుడు దెక్క అశోక్ రచించగా, సంగీతం విల్సన్, ఎడిటర్ గా సంతోష్ స్టార్, నిర్మాతగా పర్వతగిరి సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వరరావు దర్శకత్వంలో ఈ పాట రూపుదిద్దుకుంది. పాటకు ప్రత్యేకంగా సహకరించిన పర్వతగిరి ఎంపీటీసీ మాదుగుల రాజు, ఉపసర్పంచ్ రంగు జనార్ధన్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రంగు కుమార్ కు దెక్క అశోక్ అభినందనలు తెలిపారు. సమావేశానికి హాజరైన టీం అందరికి ఎమ్మెల్యే ఆశీస్సులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిలు, జడ్పిటిసిలు, కార్పొరేటర్లు, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, బంధుమిత్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తెచ్చుకుంది కాదు... సోనియమ్మ ఇచ్చింది

- ఆత్మబలిదానాలను చూడలేక తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిన సోనియా
- జనగామ నియోజక వర్గ బిఆర్ఎస్ టికెట్ ఆంధ్రావాడికి ఇచ్చాడు కేసీఆర్
- పొన్నాలకు ఓటు బ్యాండ్ లేదు అందుకే గులాబి తీర్థం పుచ్చుకున్నాడు.
- తెలంగాణ ప్రజలను నిండా ముంచిన కేసీఆర్
- కోడిని తినేటోడిని పక్కన పెట్టి ఏనుగు తినోటోడికి జనగామా సీటా
- పల్లా రాజేశ్వర్ రెడ్డి స్థానికుడు కాదు.. ఈ ప్రాంత ప్రజల అవసరాలు తెలవది
- మమ్మల్ని చూసి ఓటు వేయరు అన్న మంత్రి మాటా నిజమే...
- నిజాన్ని ఒప్పుకున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు
- బిఆర్ఎస్ నాయకులను ఎవ్వరు నమ్మే పరిస్తితి లేదు. మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి




**జనగామ, అక్టోబర్ 17, మనం ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా నడుస్తున్న ఉద్యమాన్ని నిమ్మరసం తాగి నీరుగారుస్తున్న సమయంలో విద్యార్థులు, యువకులు ఉవ్వెత్తున ఉద్యమాన్ని కొనసాగిస్తూ ఆత్మబలిదానాలతో శోకసముద్రంలో తల్లడిల్లుతున్న తల్లిదండ్రుల కడుపుకోతను చూడలేక నోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించింది. తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తే తెలంగాణను నేను తెచ్చానని నమ్మబలిక తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన కేసీఆర్ రాష్ట్ర ప్రజలను 10 సంవత్సరాలలో నిండా ముంచాడని మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. జనగామ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకుతిన్న కేసీఆర్ కే దక్కుతుందని అబద్దాలు ఆడి తెలంగాణ ప్రజల ఆశలు పెంచి కేసీఆర్ అలిసిపోయాడని, తెలంగాణ పదాన్ని తీసేసి బిఆర్ఎస్ అనే పదం పెట్టుకుని దేశాన్ని దోచుకునేందుకు కొత్త నాటకం ఆడుతున్నాడని అన్నారు. తెలంగాణ ప్రజలు అమాయకులు కాదు త్వరలోనే కేసీఆర్ కు బుద్ధి చెపుతారని అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ పార్టీని భూస్థాపితం చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. 2014-18 సంవత్సరంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండానే 2023 ఎన్నికలకు వచ్చి అబద్దాలు ఆడి వెల్లిపోయాడని అన్నారు. ఇండ్రస్ట్రియల్ కారిడార్ కోసం సెక్రటేరియట్ లో ఫైల్ మూవ్ చేయకుండా కాలయాపన చేశాడని అన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రస్తుతం జనగామకు ఏం ముఖం పెట్టుడుని వచ్చావని ఎద్దేవ చేశారు. కళ్లెం రోడ్డులో లెక్షర్ పార్క్ ఏర్పాటు చేస్తాని ఆశలు చూపారని, చేర్యాల జనగామ ప్రాంత ప్రజల ఆత్మబలదానావల్ల తెలంగాణ తెచ్చుకుని తెలంగాణ కు సీఎం అయ్యావని, ఆత్మబలి ధానాలను చూడలేక సోనియాగాంధి తెలంగాణ ఇచ్చింది తప్ప ఎవరో తెచ్చింది కాదు అని అన్నారు. రంగప్ప చెరువును పర్యాటక కేంద్రంగా చేస్తామని చెప్పి చేతులు దులుపుకున్నారే తప్ప జనగామ ప్రాంతానికి ఏమి ఒరగబెట్టింది లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో మండలాలలను రెవెన్యూ డివిజన్ లుగా ప్రకటించి చేర్యాలను రెవెన్యూ డివిజన్ గా ఎందుకు ప్రకటించలేదని ప్రశ్నించారు. చేర్యాల ప్రాంతంపై సవతితల్లి ప్రేమను వలకబోస్తున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో అధికారం కాంగ్రెస్ పార్టీదేనని చేర్యాలను రెవెన్యూ డివిజన్ ప్రకటించడం ఖాయమని అన్నారు. ఒటుకు 5 వేలు కాదు 20 వేలు ఇచ్చినా పల్లా గెలవడని అన్నారు. కోడిని తినేటోడిని పక్కనపెట్టి ఏనుగు తినోటోడిని తెచ్చిపెట్టిన కేసీఆర్ కు ఈసారి పరాభవం తప్పదని అన్నారు. పల్లా లాంటి మనిషి నాఇంట్లోనే ఉంటాడని చెప్పడం సిగ్గుచేటుగా ఉందని, పల్లా ని ఇంట్లో ఉండేటోడిని ఇంట్లో ఉంచుకోక ఇక్కడికి ఎందుకు తోలుతున్నట్లో అని ఎద్దేవ చేశారు. నీ ఇంట్లో ఉంటే జనగామ నియోజకవర్గ ప్రజలకు సేవలు ఎవరు చేయించాలో తెలపాలని అన్నారు. మా ముఖాలు చూస్తే ఓట్లు ఎవరు వేయరని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్న మాటలు ముమ్మాటికి నిజమని అన్నారు. పల్లా స్థానికుడు కాదని స్థానిక ప్రజల బాగోగులు తెలిసిన నాయకులనే ఎన్నుకోవాలని అన్నారు. తెలంగాణ ప్రజల వద్ద దోచుకున్న డబ్బు టిఆర్ఎస్ నాయకుల వద్ద లెక్కలేనన్ని ఉన్నాయని అన్నారు. తెలంగాణ ప్రాంతంలో భూకబ్జాలు చేసి గోనె సంచుల నిండా డబ్బులు నింపుకుంటున్నారని అన్నారు. కబ్జాలు చేసిన భూమి తిరిగి ఇవ్వక తప్పదని అన్నారు. ఎన్నో లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి, విద్యార్థులను నిరుద్యోగులుగా తయారు చేస్తున్నారని, 2 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉంటే వేల సంఖ్యలో మాత్రమే నోటిఫికేషన్లు వేస్తున్నారని అన్నారు. క్వింటాలు 500 రూపాయలు రైతులకు బోనస్ గా కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని అన్నారు. నిన్నటి కేసీఆర్ సభ విఫలమయ్యిందని, నాన్ లోకల్ వారే వచ్చారని 1 శాతం వారే జనగామ నియోజకవర్గ ప్రజలు ఉన్నారని అన్నారు. జనగామ టికెట్ ఆంధ్రా ప్రాంతానికి చెందిన పల్లా రాజేశ్వర్ రెడ్డి కి ఇచ్చి తెలంగాణ జనగామ ప్రజలను మోసం చేస్తున్నాడని అన్నారు. పొన్నాలకు ఓటు బ్యాంక్ లేకనే బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నాడని అన్నారు. కాంగ్రెస్ అదిష్టానమే వద్దనుకుంది పొన్నాలను కార్యకర్తలు ఎలా కావలనుకుంటారు. పొన్నాల వెళ్ళాక కాంగ్రెస్ లో భారీగా చేరికలు సాగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కంచ రాములు, గిరి కొండల్ రెడ్డి, వేమల్ల సత్యనారాయణ రెడ్డి, మేడ శ్రీనివాస్, చార బుద్ద దయాకర్ రెడ్డి, మోటి శ్రీనివాస్, కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు

# రెడీమేడ్ షాప్ ను ప్రారంబించిన డీప్యూటీ కమిషనర్ రవీందర్ గౌడ్



**కాజీపేట, అక్టోబర్ 17, మనం న్యూస్ :** కాజీపేట పట్టణంలోని నిట్ సెంటర్లో యంగ్ డ్రీంమ్జ్ రెడీమేడ్ షాప్ ను మంగళవారం జిహెచ్ఎంసీ డీప్యూటీ కమీషనర్ గోడిశాల రవీందర్ గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఉమ్మడి జిల్లా గౌడ జెఏసి కన్వీనర్ డా చిర్ర రాజు గౌడ్, కో-కన్వీనర్ లు తాళ్లపెల్లి సురేష్ గౌడ్, అనంతుల రమేష్ గౌడ్, అనపురం సుదర్శన్ గౌడ్, సన్ లైఫ్ హాస్పిటల్ డా అన్వేష్ గౌడ్, ఎరుకొండ రమేష్ గౌడ్, కొమ్మిడి మోహన్ రెడ్డి, బత్తిని శంకర్ లింగం గౌడ్, మోడెం రమేష్ గౌడ్, పాలాయి రవి, గోడిశాల శ్రీనివాస్ గౌడ్, బెజ్జంకి యుగంధర్, కోలేపాక అరుణ్, బూర కృష్ణ గౌడ్, గడ్డమీది శ్రీధర్ గౌడ్, బస్వారాజ్ దిలీప్, షాప్ యజమాని వెంకట్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మృతిని కుటుంబానికి పద్మశాలి వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సాయం



**పాలకుర్తి, అక్టోబర్ 17, మనం న్యూస్ :** మండలం లోని వల్మిడి గ్రామ పద్మశాలి కోడం సోమ నరసయ్య అనారోగ్యంతో ఇటీవల మరణించగా కుటుంబానికి మంగళవారం శ్రీ సోమనాథ పద్మశాలి వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి మూడు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో శ్రీ సోమనాథ పద్మశాలి వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు మాచర్ల సారయ్య, కార్యదర్శి దేవసాని కృపాకర్, కోశాధికారి కూరపాటి సుదర్శన్, గూడూరు గ్రామ మాజీ సర్పంచ్ మాచర్ల పుల్లయ్య, మండల పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు రాపోలు తిరుపతి, వల్మిడి గ్రామ పద్మశాలి కుల నాయకులు భారత శ్రీనివాస్, భారత మనోహర్, భారత సోమనారాయణ, చిలుక మారి రమేష్ తదితరులు పాల్గొన్నారు

# టిఆర్ఎస్ పార్టీ కార్యకర్త పాడె మోసిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి, అక్టోబర్ 17, మనం న్యూస్ :** పార్టీ నాయకుని అంతిమ యాత్రలో మంత్రి దయన్న పాల్గొని పాడె మోసారు. వరంగల్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం రాయపర్తి మండలం సన్నూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కోలా రామ్మూర్తి మంగళవారం అనారోగ్యంతో మరణించగా విషయం తెలిసిన వెంటనే రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అతని పార్థివ దేహానికి నివాళులు అర్పించి, వారి అంతిమ యాత్రలో పాల్గొని పాడె మోసి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ ఇంచార్జి గుడిపూడి గోపాల్ రావు, రాయపర్తి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఉపాధ్యక్షులు గబ్బెట బాబు, సర్పంచ్ నలమాస సారయ్య, కోవూరుమళ్ళు రమేష్ రెడ్డి, గూబ అశోక్, ఉమ్మడి సన్నూరు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ స్టేషన్లను పరిశీలించిన ఎసిపి రఘు చందర్



**రాయపర్తి, అక్టోబర్ 17, మనం న్యూస్ :** రాబోయే అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా, శాంతియుతంగా జరిపేందుకు ఓటర్లు భయాందోళనలకు గురి కాకుండా ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగం చేసుకు నేందుకు మండలంలోని వివిధ గ్రామాలలో మంగళవారం ఏసిపి రఘుచందర్ పోలింగ్ బూత్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పోలీసులకు తగు సలహాలు సూచనలు అందించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట సీఐ శ్రీనివాస్ రాయపర్తి ఎస్సై విజయ్ కుమార్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిల్పూర్ మండలంలో ఓటు హక్కుపై అవగాహన




**చిల్పూర్, అక్టోబర్ 17, మనం న్యూస్ :** చిల్పూర్ మండలంలో ఓటు హక్కు పై అవగాహన సదస్సులు కొనసాగుతున్నాయి. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, పౌర సంబంధాల శాఖ అధికారుల ఆదేశానుసారం తెలంగాణ సాంస్కృతిక సారధి కళాజాత ఆధ్వర్యంలో మంగళవారం చిల్పూర్ మండలం వెంకటేశ్వరపల్లి కమాన్ వద్ద ఓటు హక్కు అవగాహనపై కళాజాత నిర్వహించారు. కళాజాత టీం లీడర్ పినమల్ల గద్దర్ సాంబయ్య నేతృత్వంలో కళాకారులు డప్పు వాయిద్యాలతో ఆటలు, మాటలు, పాటలతో ప్రజలను చైతన్యపరిచారు. నవంబర్ 30 న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును ప్రజాస్వామ్య బద్ధంగా సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఓటు హక్కు ద్వారా నియోజకవర్గానికి నిజమైన సేవకున్ని ఎన్నుకోవాలని, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గడిపే బాలయ్య, బొమ్మెర రవి, తిప్పర్తి శ్రీనివాసులు, చిరంజీవి, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లోకి 15 కుటుంబాలు

### కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే పెద్ది



**నర్సంపేట టౌన్, అక్టోబర్ 17, మనం న్యూస్ :** నర్సంపేట పట్టణంలోని 1 వ వార్డుకు చెందిన 15 కుటుంబాలు మంగళవారం కాంగ్రెస్ పార్టీ నుండి నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీ లో చేరినవారిలో ఇంజపురి సృజన్, దొమ్మటి క్రాంతి కుమార్, బోల్ల రంజిత్, మల్యాల సుమన్, బుషణాబోయిన రాజు, భారత్ జి, శరత్‌జి, సందీప్, రాకేష్ జి, శరత్ జి, సందీప్, నిశంత్, గణేష్‌జి, కన్న కుమార్, ఉస్మాన్, ఇషాన్ ఉన్నారు. వీరిని 1వ వార్డు కౌన్సిలర్ దేవోజు తిరుమల పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకట్ నారాయణ గౌడ్, క్లస్టర్స్, బీసీ సెల్ టౌన్ ప్రధాన కార్యదర్శి దొమ్మటి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా

### -ఎమ్మెల్యే ఆరూరి రమేష్



**వర్ధన్నపేట, అక్టోబర్ 17, మనం న్యూస్ :** వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని తనను మరోసారి గెలిపించి సేవ చేసే భాగ్యం కల్పించాలని ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు మంగళవారం వర్ధన్నపేట పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలు రాగానే కొందరు నాయకులు ఓట్ల కోసం గారడీలు చేస్తుంటారని అన్నారు మాయమాటలు చెప్పి మభ్యపెట్టాలని చూస్తారు అధికారంలోకి వస్తే అది ఇస్తాం ఇది ఇస్తామంటూ వాగ్దానాలు చేసి ఎన్నికలు పూర్తికాగానే వారి అడ్రస్ లేకుండా పోతుందన్నారు. మొత్తం నియోజకవర్గంలో సంక్షేమానికి 2.79 కోట్ల రూపాయల పథకాలు అందజేశామన్నారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు 4300 కోట్ల రూపాయలు ఖర్చు చేసి అభివృద్ధి చేశామన్నారు అభివృద్ధిలో దూసుకుపోతున్న రాష్ట్రాన్ని ఆగం చేయాలని కుట్ర చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్ రావు, జిల్లా రైతుబంధు సమితి కో ఆర్డినేటర్ ఎల్లావుల లలిత యాదవ్, వర్ధన్నపేట ఐనవోలు ఎంపీపీ లు అన్నమనేని అప్పారావు, మార్నేని మధుమతి రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు

# సభ ఏర్పాటు కు సూచనలు చేసిన ములుగు ఎమ్మెల్యే సీతక్క



**ములుగు వెంకటాపూర్, అక్టోబర్ 17, మనం న్యూస్ :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం రామప్ప (రామాంజపురం ) లో నేడు జరగబోయే బహిరంగ సభ కు ముఖ్య అతిధిగా అగ్ర నాయకులు ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఎంపీ రాహుల్ గాంధీ, ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ రానున్న సందర్భంగా సభ ఏర్పాటు పై ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క మంగళవారం సమావేశంలో పాల్గొని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

### మృతుల కుటుంబాలకు

# ఎంపిటిసి ఆర్థిక సహాయం



**లింగాల ఘనపురం, అక్టోబర్ 17, మనం న్యూస్ :** మండలంలోని నేలపోగుల గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గుగ్గిల్ల రామక్క, గుగ్గిల్ల యాదలక్ష్మి కుటుంబాలను స్థానిక కాంగ్రెస్ ఎంపిటిసి, సాంస్కృతిక సేన రాష్ట్ర కార్యదర్శి గుగ్గిల్ల నర్సయ్య మంగళవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఒక్కొక్క కుటుంబానికి ఆర్థిక సహాయంగా 100 కేజీల బియ్యాన్ని ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు గైని ప్రవీణ్, ఉపాధ్యక్షులు జోగు ఆంజనేయులు, వార్డు సభ్యులు గుగ్గిల్ల యాకలక్ష్మి, అబ్బాయిలు యూత్ ఉపాధ్యక్షులు పన్నీర్ అరుణ్, సహాయ కార్యదర్శి గుగ్గిళ్ళ ప్రభాకర్, గౌరవ అధ్యక్షులు ఆకుల సాయి ప్రసాద్, సీనియర్ నాయకులు ఆకుల సత్తయ్య, ఖాళీ ఐలయ్య, గుగ్గిళ్ళ కొమరయ్య మైల సాయిలు, గుగ్గిళ్ళ యాదయ్య, సిపిఎం నాయకులు గైని బిక్షగౌడ్, ఆకుల యాకన్న, అంబాల శ్రీధర్, గైని నవీన్, తూర్పాటి ఆంజనేయులు, గుగ్గిళ్ళ యల్లేష్, గుగ్గిళ్ళ నాగరాజు, పల్నాటి మహేందర్, గుగ్గిళ్ళ సాగర్, గుగ్గిళ్ళ సోమన్న, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# కడియం గెలుపుకోసం జోరుగా ప్రచారం



**లింగాల ఘనపురం, అక్టోబర్ 17, మనం న్యూస్ :** స్టేషన్ ఘనపూర్ అభ్యర్థి కడియం శ్రీహరి గెలుపుకోసం నెల్లుట్ల గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మంగళవారం బైక్ పై ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు చిట్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ మచ్చ లేని నాయకుడు కడియం శ్రీహరి అలాంటి నాయకుని గెలిపించుకొని గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవాలని కోరారు.

# ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని కలిసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**జఫర్‌గఢ్, అక్టోబర్ 17, మనం న్యూస్ :** జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని తన నివాసం నందు మంగళవారం జఫర్‌గఢ్ మండలంలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి మాట్లాడుతూ ఈ నెల 27 న స్టేషన్ ఘనపూర్ లో బిఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నామని ఈ భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరవుతారని అన్నారు. ఈ సభకు అన్ని కులాలవారు, మహిళలు, కార్యకర్తలు, ప్రజలు తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాటికాయల వరుణ్, జిల్లా నాయకులు కుల్ల మోహన్ రావు, ఎంపీటీసీ లు జ్యోతి, రజిత యాకయ్య, ఇల్లందుల స్రవంతి మొగిలి, సోమశేఖర్, స్వామి, రాజు, నాగరాజు, తాటికాయల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అభిమానం వెలకట్టలేనిది



**వరంగల్ శివనగర్, అక్టోబర్ 17, మనం న్యూస్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 33 వ డివిజన్ యూత్ వైస్ ప్రెసిడెంట్ బాలబైన శేఖర్ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పై అభిమానంతో కేటీఆర్ చిత్రపటంతో పాటు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పేరు చేతిపై పచ్చబొట్టు వేసుకొని తన అభిమానాన్ని చాటుకున్నారు. గతంలో సైతం తన మరో చేతిపై కేసీఆర్ చిత్రాన్ని టాటూ వేయించుకుని బిఆర్ఎస్ కేసీఆర్, కేటీఆర్, నన్నపునేనిపై ఉన్న అభిమానాన్ని టాటూ రూపంలో చూపించారు. మంచి చేసే నాయకులను తాను ఆరాధిస్తానని అందుకే వారి చిత్రాలను పేరును పచ్చబొట్టు వేసుకున్నానని శేఖర్ తెలిపారు.

## నేడు తెలంగాణలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ పర్యటన ఖరారు



**ములుగు, అక్టోబర్ 17, మనం న్యూస్ :** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ రోజురోజు కు దూకుడుని పెంచుతుంది, దీనిలో భాగంగా ఆ పార్టీ ముఖ్య నేత రాహుల్ గాంధీ తెలంగాణలో పర్యటిచున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ సమాయత్తం అవుతోంది. నేటి నుంచి ఎన్నికల రణరంగంలోకి దిగబోతోంది. ప్రణాళికలో భాగంగా నేటి నుంచి ఎన్నికల సమర శంఖం పూరించబోతోంది. ఏఐసిసి అగ్ర నేతలు రాహుల్‌గాంధీ ప్రియాంక గాంధీ నేడు తెలంగాణ రాష్ట్రంలో పర్యటించునున్నారు. ములుగు జిల్లాలోని రామప్ప దేవాలయాన్ని రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ నేటి సాయంత్రం 4 గంటల సమయంలో దర్శించుకుంటారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీల మేనిఫెస్టోను శివుడి ముందు పెట్టి ప్రత్యేక పూజలు చేస్తారు. రాహుల్ గాంధీకి శివుడిపై విశ్వాసం ఉంది. శివుడిని దర్శించుకుని బస్సు యాత్ర మొదలు పెడుతున్నట్లు తెలుస్తోంది.మొదటిరోజు ములుగు, భూపాలపల్లి పరిధిలో మహిళలతో మాట్లాడి సమస్యలను తెలుసుకుంటారు. రెండో రోజు కరీంనగర్ జిల్లాలో, మూడో రోజు నిజామాబాద్ జిల్లాలో బస్సు యాత్రను రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ, కాంగ్రెస్ అగ్రనేతలు చేపట్టనున్నారు.

## సభా ప్రాంగణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే సీతక్క

**ములుగు వెంకటాపురం, అక్టోబర్ 17, మనం న్యూస్ :** వెంకటాపురం మండల రామప్ప ( రామాంజపూర్) లో నేడు నిర్వహించబోయే బహిరంగ సభకు ముఖ్యఅతిథిలు గా హాజరుకానున్న ఆల్ ఇండియా కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎంపీ రాహుల్ గాంధీ, ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ విచ్చేయనున్న సభ పరిసర ప్రాంతాలను ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క మంగళవారం పరిశీలించారు. ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు, అధికారులు ఉన్నారు.

# భువనగిరి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బీసీ కే ఇవ్వాలి





### -పచ్చమట్ల శివరాజ్ గౌడ్ కు టికెట్ ఇవ్వాలని నియోజకవర్గ బీసీల డిమాండ్

**శ్రీనగర్ కాలనీ, అక్టోబర్ 17 :** భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా బీసీ లకే ఇవ్వాలని నియోజకవర్గ బీసీ ప్రజల డిమాండ్ రోజురోజుకు పెరుగుతోంది. యువకుడు, విద్యావంతుడు, ప్రజలతో, కార్యకర్తలతో సత్సంబంధాలు, సేవా స్ఫూర్తి, 40 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలో అనుభవం, నియోజకవర్గ ప్రజలకు అత్యంత సన్నిహితుడిగా, ఎంపీ కోమటి రెడ్డి వెంకట రెడ్డి కి అత్యంత అనుచరుడు, గత సాధారణ ఎన్నికలలో తన పేరు వార్ రూమ్ దాకా వెళ్ళిన, ఏ ఆపద వచ్చినా సహాయం చేయడంలో ముందు వరుసలో ఉండే పచ్చమట్ల శివరాజ్ గౌడ్ ను భువనగిరి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించాలని స్థానిక ప్రజలు, నియోజకవర్గ బీసీ లు కోరుకుంటు న్నారు. తొలత పంజాల రామాంజనే యులకు భువనగిరి టికెట్ ఇవ్వాల నుకున్న తన వయసు, ఆరోగ్య, ఇతర కారణాల రిత్యా భువనగిరి టికెట్ కి పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ పేరు ఖరారు చేయడానికి స్క్రీనింగ్ కమిటీ మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తుంది. ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే తో మంచి సంబంధాలు ఉండటం, ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అండదండలు పుష్కలంగా ఉండటంతో పాటు ఇటు క్యాడర్లో సైతం బీసీ లలో శివరాజ్ గౌడ్ సరైన వ్యక్తి అని నమ్ముతుండడం, ఇతర టికెట్ ఆశావాహులలో కూడా శివరాజ్ గౌడ్ అభ్యర్థత్వతంతో ఎలాంటి గొడవలు లేకపోవడంతో రామాంజనేయులు గౌడ్ కి నామినేటెడ్ పోస్ట్ ఇచ్చి శివరాజ్ గౌడ్ ని ఎమ్మెల్యేగా బరిలోకి దింపేలా స్క్రీనింగ్ కమిటీ ఆలోచన చేస్తున్నట్లు సమాచారం.

# బండారుపల్లి గ్రామం నుండి 30 మందికి పైగా కాంగ్రెస్ పార్టీలో చేరిక





### -వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన నాయకులు
### -పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క

**ములుగు, అక్టోబర్ 17, మనం న్యూస్ :** ములుగు మండల బండారుపల్లి గ్రామంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బానోత్ రవిచందర్ ఆద్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేయగా అట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా మన ప్రియతమ నేత, ఏఐసీసీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క విచ్చేసి వివిధ వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చేవారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ ప్రజా సమస్యల్లో నిత్యం పోరాటం చేస్తూ, ప్రజల కష్టాలను తీర్చాలని ఒక ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేగా అధికార పార్టీపై పోరాటం చేస్తూనే ఉన్నానని, నిత్యం ప్రజా కష్టాల్లో ప్రజలకు అండగా నిలబడి కరోనా కాలంలో, వరదల వల్ల నష్టపోయిన బాధితులకు సహాయం అందిస్తూ, ములుగు ప్రాంత సమస్యలపై పోరాడుతూనే ఉన్నానని అన్నారు. ప్రతి క్షణం కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతరం శ్రమిస్తూ ఉన్నానని, అలాగే ఇప్పుడు అధికార పార్టీలో ఉండి అత్యున్నత పదవులు పొందిన కూడా ప్రజల కష్టాలను పట్టించుకోలేదని, ఇప్పుడు ఎన్నికల సమయం రాగానే ఓట్ల కోసం నాటకాలాడుతు మోసం చెయ్యడానికి వస్తున్నారని అన్నారు. కరోనా సమయంలో కానీ, వరదల సమయంలో కానీ, వడ్ల కొనుగోలు విషయంలో కానీ ఏ రోజు ప్రజల్లోకి రాని నేతలు ఈ రోజు వచ్చి ఓట్ల కోసం డ్రామాలాడుతున్నారని అన్నారు. పేదల పార్టీ కాంగ్రెస్ పార్టీ, పేదల పక్షాన నిలబడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, గృహలక్ష్మి పథకం కోసం అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికీ ఇల్లు ఇవ్వాలని అన్నారు. దళిత ముఖ్యమంత్రి అని చెప్పి యావత్తు తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేశారని, 1200 మంది విద్యార్థుల ఆత్మ బలిదానం వల్ల వచ్చిన తెలంగాణ రాష్ట్రాన్ని కల్వకుంట్ల కుటుంబం గద్దెనెక్కి రాష్ట్రాన్ని దోచుకుతిన్నారని, ఇంటికో ఉద్యోగం, కేజీ టూ పీజీ ఉచిత నిర్బంద విద్య, దళితులకు 3 ఎకరాల భూమి ఇస్తా అని, అర్హులైన అందరికీ డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇస్తానని నమ్మించి మోసం చేశారని అన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ హయాంలోనే ఎన్నో సంక్షేమ పథకాలు పేదలకు చేరువయ్యాయని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరా జల ప్రభ ద్వారా బోర్లు, పంట రుణాలు, లక్ష రూపాయల రుణమాఫీ, ఫీజ్ రీ ఎంబార్స్‌మెంట్, ఆరోగ్య శ్రీ, ఉచిత విద్యుత్, ప్రాజెక్టులు, కల్వర్టులు, పాఠశాలలు, కళాశాలలు అన్ని కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే జరిగాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించడానికి వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి విచ్చేసిన వారికి అందరికీ నా తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని అన్నారు. ఈ రోజు వివిధ పార్టీల నుండి మాజీ సర్పంచ్ జంజిరాల దేవయ్య, సమ్మయ్య గౌడ్ గార్లతో సహా 30 మందికి పైగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుని పార్టీ పోరాటాలలో భాగం అయినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ, వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల యూత్ అధ్యక్షులు కుక్కల నాగరాజు, ఎంపీటీసీ మావూరపు తిరుపతి రెడ్డి, జక్కుల రేవంత్, కక్కేర్ల అశోక్ గౌడ్, నెల్లుట్ల రాజయ్య, రమనాకర్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# నాడు ఉద్యమంకోసం... నేడు ప్రజాసేవకోసం

నాడు తెలంగాణ కోసం ఉద్యమం చేసి...నేడు తెలంగాణ అభివృద్ధిలో భాగస్వామి అవుతూ ప్రజలకు సేవ చేస్తున్నారు డా. బొమ్మర బోయిన కేశవులు. సమాచార హక్కు పరిరక్షణ సమితి జాతీయ చైర్మెన్ గా కొనసాగుతూ సమాచార హక్కు చట్టం పై విసృతంగా అవగాహన కల్పిస్తూ ప్రజలను చైతన్యం చేస్తున్నారు.నల్గొండ జిల్లా కు చెందిన డా. బొమ్మర బోయిన కేశవులు ఎంటెక్, పీహెచ్డి పూర్తి చేశారు. నల్గొండ జిల్లా కేంద్రం లో నివాసం ఉంటు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో తన కార్యకలాపాలను కొనసాగిస్తూ ముందుకు సాగుతున్నారు. ఆయనస్వగ్రామం చండుర్ మండలం కస్తాల గ్రామం. 2006 నుంచి 2009 సంవత్సరం వరకు ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ గా పనిచేశారు. నాడు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమం జరుగుతున్న సమయంలో విద్యార్థుల కోరికతో తన వృత్తికి రాజీనామా చేసి ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. 2009లో తెలంగాణ జెఏసి కో-ఆర్డినేటర్ గా బాధ్యతలు చేపట్టి తెలంగాణ ఉద్యమాన్ని బలోపేతం చేశారు.విద్యార్థుల తో మమేకమై ఉద్యమాన్ని ఉధృతం చేశారు. స్వరాష్ట్ర సాధన కోసం నాటి ఉద్యమ నేతల కార్యాచరణను అమలు చేస్తూ తెలంగాణ రైల్ రోకో, సకలజనుల సమ్మె, తెలంగాణ ఐక్యవేదిక, మిలియన్ మార్చ్, సడక్ బంద్,తెలంగాణ విద్యావంతుల వేదికలో వివిధ ప్రముఖులతో మమేకమై పెద్ద ఎత్తున ఉద్యమం చేశారు. అటు జనం ను, విద్యార్థులను ఉద్యమంలో ఉత్సాహంగా పాల్గొనేలా చైతన్యం చేశారు. నీళ్లు, నిధులు, నియామకాల్లో జరుగుతున్న అన్యాయాన్ని వివరించి ప్రజలను చైతన్యం చేయడంలో క్రియాశీలక పాత్ర పోషించారు. ఉద్యమం తీవ్ర రూపం దాల్చడంలో ప్రముఖ పాత్ర పోషించారు. ఉద్యమంలో పాల్గొంటునే 2009లో సమాచార హక్కు పరిరక్షణ సమితి (ఎస్ హెచ్ పిఎస్) సంస్థను ప్రారంభించారు. ఆ సంస్థ రిజిస్ట్రేషన్ నెంబర్ 100/2016 సంస్థను ప్రారంభించి సమాచార హక్కు పరిరక్షణ సమితి (ఎస్ హెచ్ పిఎస్) జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టారు. క్షేత్ర స్థాయిలో గ్రామాల లో నివసెంచే ప్రజలకు, నిరక్షరాస్యులకు సమాచార హక్కు చట్టం వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ పెద్ద ఎత్తున అవగాహన సదస్సులు నిర్వహించారు. సమాచార హక్కు చట్టంపై ప్రజల్లో చైతన్యం వచ్చేలా చేశారు. ఈ విధంగా పెద్ద ఎత్తున పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహించడం వల్ల 2016వ సంవత్సరంలో ఎస్ హెచ్ పిఎస్ కమిటీ సభ్యులు డ్రా . కేశవులు ను ఆర్టిఐ ఆక్ట్ (ఎస్ హెచ్ పిఎస్) స్టేట్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం



జరిగింది. ఆ సమయం నుంచి సంస్థను వివిధ జిల్లాల్లో కార్యాలయాలు మరియు కమిటీ లు ఏర్పాటు చేశారు.2016 లో తెలంగాణ వికాస సమితిలో సభ్యునిగా కొనసాగుతూ తద్వారా ప్రజలందరికీ ప్రభుత్వం ద్వారా వచ్చే వివిధ రకాల సంక్షేమ పథకాల గురించి విస్తృతంగా ప్రచారం చేస్తూ ప్రజలకు వివరించారు.2019 జనవరి 26న రోజున సమాచార హక్కు పరిరక్షణ సమితి రాష్ట్ర కమిటీ డా బొమ్మరబోయిన కేశవులు ను నేషనల్ ఛైర్మెన్ గా బాధ్యతలు అప్పగిస్తూ తీర్మానం చేసింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సీఎం కెసిఆర్ చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు దేశ వ్యాప్తంగా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను దేశవ్యాప్తంగా అమలు చేయాలని నేను ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద, హైదరాబాదులోని ధర్నా చౌక్ వద్ద కూడా నిరాహార దీక్ష నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు, ప్రముఖులు విద్యావేత్తలు వివిధ ప్రజాసంఘాల నాయకులు, రాష్ట్ర ప్రభుత్వ నాయకులు పలువురు మంత్రులు హాజరై సంఘీభావం తెలిపారు.

**సేవ కార్యక్రమాలు....**

ఆర్టిఐ ఆక్ట్ (ఎస్ హెచ్ పిఎస్) ఏర్పాటు ద్వారా వివిధ ఐఏఎస్ ఐపీఎస్ అండ్ జ్యుడీషియల్ ఆఫీసర్స్, ప్రజా ప్రతినిధుల సహకారంతో ఆర్టిఐ ఆక్ట్ (ఎస్ హెచ్ పిఎస్) తో కలిగే ప్రయోజనాలు వివరిస్తూ వారి సహాయ సహకారాలతో వారం లో ఒక రోజు వెసులు బాటును చూసుకుని ఒకరోజు వివిధ విశ్వవిద్యాలయాలకు మరియు కళాశాలలకు వెళ్లి విద్యార్థులకు సమాజంలో జరుగుతున్న సమకాలీన అంశాలను వివరించారు.ఈరోజుల్లో పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం వల్ల జరుగుతున్న లాభనష్టాలను గురించి మరియు నిరక్షరాస్యత వల్ల కలిగే ఇబ్బందుల గురించి వ్యసనాలకు బానిస కావడం వల్ల జరిగే ప్రమాదాలు గురిటంచి ఈరోజు దేశంలో పెరుగుతున్న వృద్ధాశ్రమ లకు గల కారణాలు గురించి తెలియజేస్తూ చైతన్యం చేస్తున్నారు. మన పూర్వికులు మరియు భారతదేశ సంస్కృతి సంప్రదాయాలు, మరియు మహనీయుల గొప్పతనం గురించి. వారీ వర్ధంతి మరియూ జయంతుల సందర్భంగా విద్యార్థుల చేత ర్యాలీలు నిర్వహించి వారి గొప్పతనం. జీవిత చరిత్ర ను తెలియ జేస్తున్నరు. వారిని ఆదర్శంగా తీసుకొని సమాజంలో ఉన్నతంగా జీవించాలని చాటుతున్నారు. తల్లిదండ్రులకు పేరు ప్రతష్ఠలు తెచ్చే విధంగా ఉండేలా వివిధ ప్రముఖులతో సమావేశాలు ఏర్పరుస్తూ విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు. ప్రతి విద్యార్థి తమ ఆరోగ్యాన్ని కాపాడు కోవడం కోసం వైదిక్ యోగ పీట్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు యోగా క్లాసులు నిర్వహిస్తూ యోగా ద్వారా జరిగే సత్ ప్రయోజనాలు తెలుసుకునేలా వివరిస్తున్నారు.జలసాధన సమితి ఆధ్వర్యంలో గల్లీ నుంచి ఢిల్లీ వరకు వినిపించే విధంగా ఉద్యమిస్తూ మా యొక్క జిల్లాలోని ఫ్లోరైడ్ మహమ్మారిని నిర్మూలించడానికి జలసాధన సమితిలో దుచర్ల సత్య నారాయణ తొ పాటు. ముఖ్య కార్యానిర్వహణ వ్యక్తిగా ఉండి ఫ్లోరైడ్ సమస్యను నిర్మూలించే విధంగా ప్రభుత్వ పెద్దలకు తెలియజేసీ అట్టి సమస్యను ప్రభుత్వ సహాయ సహకారంతో నిర్మూలించడంలో ప్రముఖ పాత్ర పోషించి ఫ్లోరైడ్ రహిత జిల్లాగా మార్చడంలో తన వంతు కృషి చేశారు.ఎలక్షన్ వాచ్ కమిటీ కన్వీనర్ గా ఉండి ఓటు హక్కు పై ప్రజల్లో చైతన్యం తెచ్చే విధంగా అవగాహన సదస్సులు ఎర్పాటు చేస్తు ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలియస్తు అదేవిధంగా ఎన్నికల సమయంలో ఎన్నికల నియమ నిబంధనలను అతిక్రమించి ప్రజలను ప్రలోభలకు గురిచేస్తు మద్యం డబ్బు మరియు ఇతర వాటినీ ఇస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేశారు. గ్రామాల్లో మహిళా సాధికత ద్వారా మహిళలపై జరిగే అఘాయిత్యాలు, వరకట్న వేధింపులు లైంగిక దాడులు బాల్యవివాహాలు ఏ విధంగా తిప్పి కొట్టాలో అనే విషయాలను తెలియజేస్తూ వారికి నేటి ప్రభుత్వం ఇచ్చే పలు పథకాల గురించి మరియు రాయితీల గురించి అవగాహన కల్పిస్తూ చైతన్యం చేస్తున్నారు. చట్టసభల్లో కలిగియున్న రిజర్వేషన్ల గురించి క్లుప్తంగా వివరిస్తూ రిజర్వేషన్ ఫలాలు అందుకునేలా అవగాహన కల్పిస్తున్నారు.లయన్స్ క్లబ్ మరియు ఫ్రెండ్స్ క్లబ్ అనే స్థానిక ఎన్జీ కళాశాల విద్యార్థుల ఆర్గనైజేషన్ కు సలహాదారుడుగా ఉంటూ కరోనా సమయంలో ప్రజలకు నిత్యవసర వస్తువులను మందులను అందజేశారు.





